# 'స్వచ్ఛ భారత్' స్థాపనే లక్ష్యం

**చినరంగనిపాలెం (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే:** స్వచ్ఛ భారత్ స్థాపనే లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కృషి చేయాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు సూచించారు. పట్టణంలోని పలు కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ముగింపు వేడుకలు నిర్వహించారు. ఆ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కేజీఆర్ఎల్ కళాశాలలో ది భీమవరం ఎడ్యుకేషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు మెరగాని అప్పారావు, ప్రిన్సిపల్ మెంటే రాణీరత్నకుమారి అధ్యాపకులు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. డీఎన్నార్ న్యాయ కళాశాల, డాక్టర్ సీఎస్ఎన్ కళాశాలలోనూఎన్ఎస్ఎస్ వేడుకలు నిర్వహించారు. డాక్టర్ సీఎస్ఎన్ కళాశాలలో కరస్పాండెంట్ డాక్టర్ చీడే సత్యనారాయణ, ప్రిన్సిపల్ సకుమళ్ల సత్యనారాయణ, రంగసాయి తదితరులు ఎన్ఎస్ఎస్ అధికారులను సన్మానించారు.